# బీఆర్‌ఎస్‌కు కార్మికులు మద్దతుగా నిలవాలి

- వారసత్వపు హక్కును కారుణ్యం రూపంలో పునరుద్ధరించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- సింగరేణి రక్షణ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం
- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్


రెబ్బెన : గోలేటిటౌన్‌షిప్‌లో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్

రెబ్బెన, నవంబర్ 27: ఆసిఫాబాద్, బెల్లంపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు కోవ లక్ష్మి, దుర్గం చిన్నయ్యకు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్ పిలుపునిచ్చారు. గోలేటి టౌన్‌షిప్‌లో సోమవారం సాయంత్రం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీశారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. సింగరేణిలో తండ్రి కొడుకుల ఉద్యోగాలు ఉండాలంటే సీఎంగా కేసీఆర్ ఉండాలన్నారు. సింగరేణిలో కార్మికుల కోసం అనేక హక్కులు కల్పించిన కేసీఆర్‌కు కార్మికులు అండగా ఉండాలన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కార్మికులు బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగెం ప్రకాశ్‌రావు, మాజీ ఉపాధ్యక్షుడు నల్లగొండ సదాశివ్, జీఎం కమిటీ మెంబర్లు మారిన వెంకటేశ్వర్లు, మాంతు సమ్మయ్య, చంద్రశేఖర్, పిట్ కార్యదర్శి కార్నాథం వెంకటేశం, మహిళ నాయకురాలు వరలక్ష్మి, సీనియర్ నాయకులు దాసరి సాంబాగౌడ్, సిరికొండ శంకర్, గోపాలకృష్ణతో పాటు పలువురు ఉన్నారు.


రెబ్బెన : గోలేటిటౌన్‌షిప్ లో టీబీజీకేఎస్ ర్యాలీ లో పాల్గొన్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్


రెబ్బెన : కార్మికులను ఓట్లు అభ్యర్థిస్తున్న టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు

**కార్మికులకు హక్కులు కల్పించింది బీఆర్‌ఎస్సే..**

మందమర్రి, నవంబర్ 27: సింగరేణిని రక్షిస్తూ కార్మికులకు అనేక హక్కులు కల్పించిన బీఆర్‌ఎస్‌కే సింగరేణి కార్మికులు మద్దతుగా నిలవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన బొగ్గుగని కార్మికులంటే సీఎం కేసీఆర్‌కు ఎనలేని అభిమానమన్నారు. గతంలో జాతీయ సంఘాలు రద్దు చేయించిన వారసత్వపు ఉద్యోగాల హక్కును కారుణ్య నియామకాల పేరిట తిరిగి అమలు చేయించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. కారుణ్య నియామకాల ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించాయని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ చెన్నూర్ నియోజక వర్గ అభ్యర్థి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిన కుట్రలను నిరాహార దీక్ష, పోరాటం ద్వారా అడ్డుకుని కార్మిక వర్గానికి అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే సింగరేణిని తెగనమ్ముతారని వారిని నమ్మితే గోస పడతామన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత సింగరేణి అభివృద్ధి చెందడంతో పాటు కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని స్వేచ్ఛాయుత వాతావరణ ఏర్పడిందని తెలిపారు. సింగరేణి మరింత అభివృద్ధి చెందాలన్నా, మరిన్ని హక్కులు సాధించాలన్నా ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు కార్మికులు, వారి కుటుంబాల ప్రజలు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేసి బాల్క సుమన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు బడికెల సంపత్, పెంద్రి రాజిరెడ్డి, తోట రాజిరెడ్డి, కోరబోయిన లక్ష్మణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

**కార్మికులు కోవ లక్ష్మికి భారీ మెజార్టీ అందించాలి**

ఆసిఫాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి కార్మిక లోకం మద్దతుగా నిలిచి భారీ మెజార్టీ అందించి గెలిపించాలని బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఏరియా లోని గోలేటిటౌన్‌షిప్ లో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కోవ లక్ష్మిని గెలిపించాలని కార్మికులను కొరారు. సీఎం కేసీఆర్ కార్మికుల కోసం కోల్ ఇండియా స్థాయి లో లేని అనేక హక్కులు కల్పించారని కొనియాడారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. సింగరేణి బాగుండాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

**జీఎం ఆఫీస్ ఏరియాలో ప్రచారం..**

మందమర్రి పట్టణంలో బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. పట్టణంలోని యాపల్ ఏరియా జీఎం కార్యాలయం సమీప కాలనీలలో టీబీజీకేఎస్ నాయకులు పోస్టర్లతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధి పనులపై నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో బీఆర్‌ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను బలపరచి కారు గుర్తుకు ఓటు వేసి బాల్క సుమన్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**దుర్గం చిన్నయ్య హ్యాట్రిక్ ఖాయం**

బెల్లంపల్లి, నవంబర్ 27: బెల్లంపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య హ్యాట్రిక్ సాధించడం ఖాయమని శాంతిఖని గని పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ 23వ వార్డు స్టేషన్‌రోడ్డు కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్నయ్య గెలుపుకోసం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సైనికుల్లా కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి కార్మికులకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు కావాలంటే కేసీఆర్ మూడవ సారి సీఎం కావాలని తెలిపారు. స్టేషన్‌రోడ్డు కాలనీ మరింత అభివృద్ధి చెందాలంటే దుర్గం చిన్నయ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు. కాంగ్రెస్, సీపీఐ అనుబంధ సింగరేణి గుర్తింపు సంఘాలు ఉన్న కార్మిక హక్కులను పోగొట్టాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.


మందమర్రిఏరియా కేకే 5గని పై మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్


హాజరైన కార్మికులు


బెల్లంపల్లి : ప్రచారం నిర్వహిస్తున్న శాంతిఖని గని పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్,నాయకులు


మందమర్రి జీఎం ఆఫీస్ ఏరియాలో ప్రచారం చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు


గూడెం ఆలయంలో రావిచెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

# గూడెం..భక్త జన సంద్రం..

- సత్యదేవుని దర్శనానికి లక్షకు పైగా వచ్చిన భక్తులు
- కనుల పండువగా కార్తీక పౌర్ణమి


స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

దండేపల్లి, నవంబర్27: మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణస్వామి ఆలయానికి లక్షకు పైగా తరలివచ్చిన భక్తులతో ప్రాంగాణమంతా జనసంద్రంగా మారింది. గూడెం గోదావరి తీరం నుంచి కరీంనగర్ చౌరస్తా వరకు జాతీయ రహదారి రద్దీగా మారింది. గోదావరిలో స్నానాల అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. గుట్టపై అయ్యప్ప, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాలతో పాటు గుట్ట కింద షిర్డీసాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ లాంటి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూలైన్లు, పార్కింగ్ ఏర్పాట్లు, టిక్కెట్ కౌంటర్, వైద్య శిబిరం, ఆర్టీసీవారు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశారు. అగ్నిమాపక శాఖవారు ఫైర్ ఇంజన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. దేవాదాయదాఖ శాఖ నిర్మల్ డివిజన్ ఇన్స్పెక్టర్ రవికిషన్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. గూడెం అయ్యప్ప ఆలయంలో 200 మందికి పైగా అయ్యప్ప దీక్షాపరులు ఆలయ వ్యవస్థాపకుడు గురుస్వామి, చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో మాలాధారణ స్వీకరించారు.

**భక్తులతో కిటకిటలాడిన విశ్వనాథాలయం..**


విశ్వనాథాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మంచిర్యాల ఏసీసీ, నవంబర్ 27 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిలాడాయి. విశ్వనాథ ఆలయం భక్తులతో రద్దీగా మారింది. తెల్లవారు జామునే గోదావరి నదిలో స్నానాలు ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. ఆలయాల్లో, ఇళ్లలో ఉసిరిక దీపాలను, ఆకాశదీపాలను వెలిగించి మొక్కులను తీర్చుకున్నారు. జిల్లా కేంద్రంలోని గౌతమినగర్‌లో గల గౌతమేశ్వర ఆలయం, హైటెక్‌సిటీ హరిహర క్షేత్రాలయం, రాంనగర్ మార్కాండేయ ఆలయం, ఇతర ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

**కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో జ్వాలా తోరణం..**

సీసీసీ నస్పూర్, నవంబర్ 27: నస్పూర్ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఆలయంలో జ్వాలా తోరణం ఏర్పాటు చేసినట్లు ఆలయ అర్చకులు ప్రదీప్‌శర్మ, సుధీర్‌శర్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నీలం సదయ్య, మహేందర్‌రెడ్డి, కిరణ్, కొలిపార రమేశ్, సుధాకర్, బండారి శ్రీనివాస్, అనిల్, తదితరులున్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

శ్రీరాంపూర్, నవంబర్ 27 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 6కాలనీ శివాలయం, శ్రీరాంపూర్ కాలనీ భక్తాంజనేయాలయం, ఆర్కే 8కాలనీ సాయిబాబా మందిర్‌లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్కే 6కాలనీలోని గీతా మందిర్‌లో గీతా సత్సంగ్ అధ్యక్షుడు దాసరి రాజేశం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. ఈ కార్యక్రమంలో గీతా సత్సంగ్ కార్యదర్శి డీడీ ప్రసాద్, రాంబాబు, సభ్యులు మల్లేశ్, తిరుపతి, ఆనం దం, ఏ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రమాదేవి, స్వర్ణ, రాంచందర్ పాల్గొన్నారు.